

# మినీకథావీధి

## సలహా

అగ్నిహోత్రావధాన్లు నిప్పు లాంటి వంశంలో పుటాడు.

నిత్యాగ్నిహోత్రుడు. రోజుకు ఓ డజను పెట్టెల సిగరెట్లు తాగుతాడు. భార్యలేకుండా బ్రతకగలడుగానీ అవి లేకుండా బ్రతక లేడు. సిగరెట్లు తాగడంవల్ల భయంకర వ్యాధులు వస్తాయని పుస్తకాల్లో చదివిన నాటినుంచీ, పుస్తకాలు చదవడం పూర్తిగా మానేశాడు. సిగరెట్లు తాగడం ఆరోగ్యానికి హానికరం అన్న చట్టబద్ధమైన హెచ్చరికను సిగరెట్ పెట్టెలమీద చూసినపుడు



పాలకూర సీతాలత

ప్రభుత్వం బలవంతంవల్ల అబద్ధాల ప్రచారం చెయ్యవల్సివస్తోందే అని బాధ పడతాడు.

అతని కొడుకే ధూమేశ్వరరావు. తండ్రి కడుపున చెడపుట్టలేదు. తండ్రి అడుగు జాడలలోనే నడుస్తూన్నాడు. తండ్రిలా కాకపోయినా రోజుకో పెట్టె సిగరెట్లు తగ లేస్తాడు. ఆ విషయం అగ్నిహోత్రావధాన్లుకి తెలియదు. తన కాళ్ళమీద నిలబడి ఉద్యోగం చేసుకుంటూ తన డబ్బులే ఖర్చు పెట్టుకుంటున్నందున తండ్రికి తెలిసినా ఏమీ అనడు అన్న నమ్మకం ధూమేశ్వరరావుది.

ఓ రోజు ధూమేశ్వరరావు భోజనం చేస్తుండగా అతని తండ్రికి చిల్లరడబ్బులు అవసరం వచ్చి అతన్ని అడిగాడు. "ఫాంటు జేబులో వున్నాయి తీసుకో"మని తండ్రికి చెప్పాడు. చిల్లర డబ్బులు తీస్తుండగా అందులోని సిగరెట్ పెట్టె కన్పించింది అగ్నిహోత్రావధాన్లుకి.

ఆ రోజు రాత్రి కొడుకుని పిలిచాడు.

"సిగరెట్లు ఎన్నాళ్ళనుంచి తాగు తున్నావ్?" అడిగాడు తండ్రి.

"రెండు" అన్నాడు కొడుకు.

"నెలలా?"

"కాదు, సంవత్సరాలు."

"కానీ నాకు ఈ రోజే తెల్సింది."

మాట్లాడలేదు కొడుకు.

తండ్రి ఇలా అన్నాడు.

"చూడు, నేను నిన్నేదో తిట్టిపోస్తానని అనుకోకు. సిగరెట్లు మానడం ఎంత కష్టమో నాకూ తెల్సు. మొదటిసారి నేను దొరికిపోయినప్పుడు మా నాన్న నాకు మానమని సలహా ఇచ్చాడు. అది ఆచరణలో పెట్టడం కష్టం అయింది. అందుకని అదే సలహా నీకు ఇవ్వను. నీ డబ్బుల్తో నువ్వు కొనుక్కుంటున్నప్పుడు నాదేం పోయింది? కానీ నా సలహా మరోటి. నువ్వు నా బ్రాండ్ "విల్స్" సిగరెట్లు మాత్రం అలవాటు చేసుకోకు. ఎందుకంటే అవి నేను యిద్దరికీ కొన్లేను. వేరే బ్రాండువాడు."

తల వూపాడు పుత్రరత్నం. ●

## ఫీలర్



చందు సుబ్బారావు

బ్రహ్మం కంట్రాక్టులు చేసే రోజుల్లో వచ్చిన తాశీల్దారునల్లా మేపటం అలవాటయిపోయింది.

ఇందులో కొందరు తాశీల్దార్లు ఆనెస్ట్ తిక్కేశ్వరరావు లుండేవాళ్ళు. వాళ్ళకు లంచమియ్యబోతే, విసిరి ముఖాన కొట్టటమే కాకుండా డిప్టీ తాశీల్దారుని పిల్చి "ఈయన పేరు నోట్ చేసుకో; ఇకముందు ఇతనికి టెండర్లేవీ ఇవ్వటానికి వీల్లేదు. ఆఫీసు ఆవరణలో ఎక్కడ కనపడినా దావబాది చెవులు ముయ్యండి" అని చెప్పేయగలరు.

ఇలాంటి తిక్కపిచ్చయ్యల బారి పడకుండా ఉండేందుకు బ్రహ్మం ఓ నికార్సయిన ఫూల్ ప్రూఫ్ పద్ధతి కనిపెట్టాడు. దాన్నే 'ఫీలర్' వదులుట లేక గాలంవేయు పద్ధతి అంటారు.

క్రొత్తతాశీల్దారొచ్చి నాల్రోజులై కాస్త సెటిలయిం తర్వాత బ్రహ్మం ఓఆదివారం రోజున తన గాలం వేస్తాడు.

తన పల్లెటూళ్ళోనే ఓ వెర్రి వెంకయ్యను పిల్చి, మాంచి గడ్డ కట్టిన జున్ను టిఫిన్ కేరేజినిండా పెట్టి, అతగాడికి తాశీల్దార్ ఇంటి అడ్రసూ వివరాలు 'గట్టిగా' చెప్పి నాటకం రిహార్సులు వేయించి పట్నానికి చార్జీలిచ్చి పంపుతాడు.

వెంకయ్య ఫస్టు బస్సందుకుని పదయ్యే